నేటి దినపత్రిక
# సూర్య
## ప్రకాశం - బాపట్ల
బుధవారం 19 జూన్ 2024 పేజీలు - 8









## ఆనందబాబుకు శుభాభినందనలు తెలిపిన అప్పలాచార్యులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలుపొందిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ను వెల్లటూరు గ్రూపు దేవస్థానాల కార్యనిర్వహణాధికారి దేవి వెంకటప్లాచార్యులు ఆనంద బాబు ను మర్యాదపూర్వకం గా కలసి శుభాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా ఆనందబాబు ను శాలువాతో, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభు త్వ ఉత్తర్వులకు లోబడి దేవాలయాల నిర్వహణ కార్యక్ర మాలను నిర్వహించనున్నట్లు వేంకటప్లాచారి తెలిపారు.

## మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన డీఎంహెచ్ఓ విజయమ్మ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు మాతృ మరణాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలు తప్పక నమోదు చేయాలని అలాగే గర్భిణీ స్త్రీ తీసుకోవలసిన ఆహారం గురించి వారికి అవగాహన కల్పించాలని ప్రతి గర్భిణీ స్త్రీ తప్ప కుండ డాక్టర్ దగ్గర పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ హాస్పటల్ నందు కాన్పులు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని హై రిస్క్ కేసుల మీద ప్రత్యేకదృష్టి సారించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టీ వెంకటేశ్వర్లు, డిపిఎమ్ఓ డా. రోహిణి రత్నశ్రీ, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సౌజన్య, ఎండి ఆర్ కమిటీ సభ్యులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ నువ్వే కావాలి: దివ్యాంగుల అధ్యక్షుడు చల్లా రామయ్య



బాపట్ల, మేజర్‌న్యూస్: తాడేఫల్లి మాజీ సిఎం జగన్ ను బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య కలిసి ఆంధ్రప్రదేశ్ లో వున్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి కరోనా కష్టకాలంలో మీరు చేసిన సేవలను మరు వలేమని తెలిపారు. వాలంటీర్ లు వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా కులమతాలకు పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు సంక్షేమాలు అందించారని, మా నమ్మకం నువ్వే జగనన్న అని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారని 2029 లో మళ్ళీ జగన్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవటానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని చల్లా రామయ్య వినతి పత్రం ద్వారా తెలియజేశారు.

# నిజాంపట్నంలో పడకేసిన పారిశుద్ధ్యం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నంలోని పలు ప్రాంతాలలో పారిశుద్ధ్య లోపంతో పరిశ ప్రాంతాలు దుర్గంధంగా మారాయి. నిజాంపట్నం పాత సినిమా హాలు వెనుక రైస్ మిల్ మరియు వైన్ షాప్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, పొడి చెత్త, ఇతర వ్యర్థాలతో పెద్ద డంపింగ్ యార్డ్ లా తలపిస్తుంది. పేరుకుపోయిన చెత్తతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. చెత్త వ్యర్థాలు కుళ్లిపోయి ఆ దారిన వెళ్లే గ్రామ ప్రజలకు దుర్వాసన వస్తుందని వారు వాపోతున్నారు. పంచాయితీ సిబ్బంది సకాలంలో చెత్తను తొలగించకపోవడంతో దోమలకు ఆ ప్రాంతాలు





ఆవాసాలుగా మారి రోగాల బారిన పట్టణవాసులు పడే అవకాశం ఉంది. పంచాయితీ అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్తను తొలగించాలని ఆ ప్రాంతవాసులు కోరుచున్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి: డీఈఓ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు నేను బడికి పోతా కార్యక్రమమును విజయవంతం చేయుట లో భాగంగా జిల్లా విద్యా శాఖాధికారి, బాపట్ల పి. నారాయణ, ఎం.వి. సుధాకర్, అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త, సమగ్ర శిక్షా, బాపట్ల వారి సంయుక్త అధ్యక్షతన వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమా వేశంలో పి.దూర్జటి, డిడి, గిరిజన సంక్షేమ శాఖ, జె. రాజ దేబోర, డిడి, సాంఘిక సంక్షేమ శాఖ, డిప్యూటీ విద్యాశా ఖాధికారులు, ఉర్దూ (డి ఐ), సెక్టోరల్ అధికారులు, ఏఎ ల్ఎస్సి సమన్వయ కర్త వి.సత్యసాగర్ పాల్గొన్నారు. ఈ సమా వేశంలో భాగంగా బాపట్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర సమగ్ర శిక్షా ఆదేశాలు జారీ చేసింది. జూన్ 13 నుండి జులై 12 వరకు ఈ కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు మార్గదర్శకాలు విడుదల చేశారు. 6-14 ఏళ్ల లోపు ఉన్న పిల్లలందరూ బడుల్లో ఉండేలా చూడాలని, ఇందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమి టీలు ఏర్పాటు చేయాలని, ఇంటింటికే ప్రచా రం చేయాలని చెప్పారు. బాపట్ల జిల్లాలోని ఇద్దరూ మండల విద్యాశాఖ అధికారులు లు తప్పనిసరిగా మీ ఎంపీడీవోలను సమన్వ యము చేసుకుంటూ ఏప్రిల్ నెల నుండి జూన్ నెల వరకు క్షేత్ర స్థాయిలో సి ర్ పిలు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, పి టి ఐ లు ద్వారా గుర్తించిన ఐదేళ్ళు నిండిన 1633 పాఠశాలా స్థాయిలో గుర్తించిన 63 మంది బడి బయటి పిల్లలను, కొత్తగా గుర్తిం చిన వారిని కూడా పాఠశాలల్లో 100% శాతం చేర్పించే విధ ముగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రక్రియలో సి ఆర్ పి లు, పి టి ఐ లు ఎటువంటి అలసత్వం వహిం చకుండా నేను బడికి పోతా సర్వే ని పూర్తి చేసి బడి బయటి పిల్లలు అంద రినీ పాఠశా లల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# సముద్రంలో ఐదుగురు యువకులు గల్లంతు కాపాడిన ఈతగాళ్లు







బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యల ంక సముద్రంలో గల్లంతైన వేరు వేరు ఘటనలు మంగళ వారం చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ అంబర్ పేట్ కు చెందిన సందీప్ (26) అనే యువకుడు సూర్యలంక సము ద్రంలో స్నానమాచరిస్తూ అలల తాకిడికి ప్రమాదవశాత్తు మునిగిపోవడానికి గుర్తించిన స్థానికులు వెంటనే మెరైన్ సిబ్బందికి తెలపగా హెూంగార్డ్ శ్రీనివాస రావు, ఈతగాళ్లు సురేష్, బాల కోటేశ్వరరావు, రామకృష్ణ కలిసి యువకుడి ప్రాణాలను కాపాడి ఆటో ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించారు. సందీప్ కు చికిత్స అందించారు డాక్టర్ భరత్. మెరుగైన వైద్యం కోసం స్నేహితుల ద్వారా చీరాల ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లినట్టు సమాచారం. ఇంకో ఘటనలో గుంటూరు నల్లపాడు క చెందిన షేక్ షమీవుల్లా (21) మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్స్ చదువుతున్న విద్యార్థి, షేక్ షాహిద్ (18) నల్లపాడు, గుంటూరు. షేక్ యాసిన్ (16) చేబ్రోలు, షేక్ నజీర్ (16) చేబ్రోలు. నలుగురు యువకులు సముద్రంలో అలలు తాకిడికి ప్రమాదవశాత్తు మునిగిపోవ టంతో తోటి యాత్రికులు మెరైన్ సిబ్బందికి తెలపగా వారిని కాపాడి ఏరియా వైద్యశాలకు తరలించారు. డాక్టర్ భరత్ పర్యవేక్షణలో చికిత్స పొందిన నలుగురు యువకుల్లో షేక్ షమీవుల్లా పరిస్థితి ప్రమాదకరంగా ఉందని మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్.

# ఘనంగా కామ్రేడ్ మోటూరు వర్ధంతి వేడుకలు




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దివంగత సిపిఎం నాయకులు, ప్రజాశక్తి దినపత్రిక వ్యవస్థాపక సంపాదకులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి వేడుకలు మం డలంలోని వెల్లటూరు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. వెల్లటూరులోని ఆయన విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ప్రజ లు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ నాయకులు టి కృష్ణమోహన్ మాట్లాడు తూ అనేక ప్రజా పోరాటాలు కూలిపోరాటాలకు నాయకత్వం వహించడమే కాకుండా పత్రికా రంగంలో తనదంటూ ప్రత్యేక శైలితో రాణించారని చెబుతూ ఈ ప్రాం తంలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడమే మో టూరి కిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.తొలుత సిపిఎం సీనియర్ నాయకులు ముమ్మనేని నాగేశ్వరరావు మోటూరు విగ్రహా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం సీనియర్ సభ్యులు బట్టు నాగమల్లేశ్వరరావు సిపిఎం జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల లో ఒకర యిన పమిడిముక్కల లక్ష్మణరావు స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం భట్టిప్రోలు మండల కమిటీ సభ్యులు మురుగుడు సత్యనా రాయణ,రైతు సంఘ బాపట్ల జిల్లా కమిటీ నాయ కులు వేములపల్లి వెంకటరామయ్య,కే రామస్వామి వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు బి అగస్టిన్, బూరుగడ్డ సుబ్బా రావు,చేనేత కార్మిక సంఘం నాయకులు దీపాల సత్యనా రాయణ,ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా కమిటీ అధ్యక్షులు పి మనోజ్ మరియు వెల్లటూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి: ఎంఈఓ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బడి ఈడు కలిగిన విద్యార్థులందరినీ సర్కార్ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న అమ్మకు వందనం, స్టూడెం ట్స్ కిట్స్, ఏం డి ఎం, పి ఎం పోషణను, నాణ్యమైన విద్యను అర్హత గల ఉపా ధ్యాయుల నుండి పొందాలని దరివాద కొత్తపాలెం మున్సిపల్ యు పి స్కూల్ నందు ప్రభుత్వ కార్యక్రమం నేను బడికి పోతా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల మండల విద్యాశాఖ అధికారి ఎస్. నిరంజన్ పాల్గొని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు యామినేని నాగార్జున రావు రచించిన నేను బడికి పోతా పాట యొక్క ప్రతిని మంగళ వారం విడుదల చేసి ఆవిష్కరించారు. బడి ఈడు పిల్లలు అందరికీ బడిలో చేర్పించాలంటూ అర్థమయ్యే రీతిలో రచించిన ఈ పాట విద్యార్థులకు, తల్లి దండ్రులకు ఎంతో ఉపయోగప డుతు ందని ఉపాధ్యాయుడు నాగవర్ధన్రా వు ను అభినందించారు. కార్యక్రమంలో సి ఆర్ పి లు అనిల్, జాన్ వెస్లీ, రవి కిరణ్, నాగరాజు, శ్రీదేవి, ఇందిరా, లలి త, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధ కళాకారుడు 'వంగర'కోటేశ్వరరావు మృతి



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన వృద్ధ కళాకారులు వంగర కోటేశ్వర రావు(85) అనారోగ్యంతో మంగళ వారం ఉదయం వారి స్వగృహంలో మృతి చెందారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమా ర్తెలు న్నారు. వీరు సాంఘిక పౌరాణిక నాటకాలలో పాత్రలు ధరించి దర్శక త్వం వహించి"బేతా వెంకట్రావు నాటక కళామం దిర్" అనే సంస్థను స్థాపించి రాష్ట్ర ప్రభుత్వ,కేంద్ర ప్రభుత్వ కళాకారుల పెన్షన్ల విషయంలో కృషి చేశారు. చింతా మణిలో భవానిగా, మయసభ నాటకంలో దుర్యో ధనుడు గా"ఒరేయ్"సాంఘిక నాటక దర్శకత్వం లో అనేక సేవలు అందిం చారు.స్థానిక రామమంది రాని కి ముఖ మండప దాత గా ఒక ముఖ మండపాన్ని నిర్మించారు. వీరి మృతికి రంగస్థలం ప్రముఖులు దీపాల సత్య నారాయణ, దీపాల సుబ్రహ్మణ్యం, కౌతరపు శివశం కర సిద్ధాంతి, బూదాటి శివ నాగేశ్వ రరావు, బిట్రా వెంకటేశ్వర్లు, జంజనం హేమశంకరరావు తదితరులు సంతాపం తెలియజేశారు.

# క్రాఫ్ట్ పోస్టులు భర్తీ చేయాలి

## మంత్రి లోకేష్‌ను కలిసిన రాష్ట్ర అధ్యక్షులు ఏడుకొండలరావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నిరుద్యోగులుగా ఉన్న 5000 మంది డ్రాయింగ్, క్రాఫ్ట్ అండ్ మ్యూజిక్ ఉద్యోగ పోస్టులను డీఎస్సీ ఉద్యోగులతో పాటు భర్తీ చేయాలని ఐటీ, మానవ వనరుల శాఖామాత్యులు నారా లోకేష్‌ను డ్రాఫ్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపన బోయిన ఏడుకొండలరావు వినతి పత్రం ఇచ్చి భర్తీ చేయాలని లోకేషన్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు డీఎస్సీ పోస్టుల ద్వారా వేల సంఖ్యలో అనేక రకాల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందని, ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చిత్రకళా రంగంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న డ్రాఫ్ట్ టీచర్ పోస్టులు మాత్రం 1986వ సంవత్సరం నుండి భక్తి చేయలేదు. రాష్ట్రంలో గుంటూరు కాకినాడ విశాఖపట్నం అనంతపురం కడపతో హైదరాబాదు సెంటర్లలో డ్రాయింగ్ సేవింగ్ మ్యూజిక్ క్రాఫ్ట్ కార్పెంటర్ టైలరింగ్ ఎంబ్రాయిడరీ నందు ప్రతి సంవత్సరం 5000 మంది టెక్నికల్ టిటిసిలో శిక్షణ పొందుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రెండు లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. వారిలో 50 శాతం మంది వయోపరిమితి దగ్గరపడే పరిస్థితిలో ఉన్నారు. సహృదయంతో డీఎస్సీ పోస్టులతో పాటు డ్రాయింగ్ టైలరింగ్ మ్యూజిక్ ఎంబ్రాయిడరీ పోస్టులను భర్తీ చేసే విధంగా ఆలోచన చేసి నోటిఫికేషన్లు పై పోస్టులను కూడా జారీ చేయాలని నారా లోకేష్ ఏడుకొండలరావు వినతి పత్రం అందజేసి ప్రార్థించి కోరారు. నారా లోకేష్ సానుకూలంగా స్పందించి ఆలోచన చేసి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కొండలరావు తెలిపారు.

# త్వరలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేస్తాం

## స్థలాన్ని పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో త్వరలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేయనున్నట్లు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. అందులో భాగంగా దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులోని ఆర్.డబ్ల్యూ.ఎస్ ఆఫీస్ వద్ద గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్నా క్యాంటిన్ కోసం స్థలం కేటాయించి, 50శాతం పూర్తి చేసి మధ్యలో ఆగిపోయిన అన్నా క్యాంటిన్‌ని లక్ష్మి స్వయంగా ఆ స్థలానికి వెళ్లి పరిశీలించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతలి దర్శిలో అన్నా క్యాంటిన్ ద్వారా త్వరలో కేవలం 5 రూపాయలకే పేదలకు కడుపునిండా భోజనం అందించటం జరుగుతుంది అని అన్నారు. త్వరగా పూర్తి చేయవలసినదిగా దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్‌కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్స్ దారం నాగవేణి సుబ్బారావు, నక్క చంద్ర రంగా, ఇత్తడి దినకర్, టిడిపి నాయకులు వాసు, జూపల్లి కోటేశ్వరరావు, కర్నా శ్రీను, మధు, శ్రీనాథ్, లాయర్ రంగా తదితర టిడిపి, జనసేన, బిజెపి

# ప్రైవేట్ పాఠశాలలు తనిఖీలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలను విద్యాశాఖాధికారులు బృందం మంగళవారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ-1 జి.సుబ్బయ్య ఆయన బృందం అరుణకుమారి, అంజలిలు తూర్పుగంగవరంలోని జాహ్నవి, గీతాంజలి, గంగా, ప్రగతి, శారద, బొద్దికూరపాడులోని అమెరికల్ పబ్లిక్ స్కూల్, తాళ్లూరులో మండల విద్యాశాఖాధికారి-2 సుధాకర్ రావు, ఆయన బృందం శేషగిరి, వెంకటరావు తదితరులు ఎబీసీ హైస్కూల్, శ్రీ సరస్వతి హైస్కూల్లలో పరిశీలించారు. ఆయా పాఠశాలలలో ప్రభుత్వ గుర్తింపు పత్రాలు, అదనపు సెక్షన్ల అనుమతి వివరాలు, యూ డైస్లో ఉన్న విద్యార్థుల సంఖ్యా, గతంలో రిజిస్టర్లలో ఉన్న విద్యార్థుల సంఖ్య, ప్రస్తుతం రిజిస్టర్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యను క్షున్నంగా పరిశీలించారు. అదనంగా ఉన్న విద్యార్థులకు అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితులను వివరించారు. ఆయా కార్యక్రమాలలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్య, క్రమశిక్షణ బాలల అభివృద్ధికి బాట

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో దేశాయిపేట పంచాయతీ, ఆమోదగిరిపట్నంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వ్రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రాథమిక విద్య ప్రతి మనిషికి ఎంతో అవసరమని ఇక్కడ నేర్చుకున్న విద్య, క్రమశిక్షణ బాలల అభివృద్ధికి బాట వేస్తున్నదని అన్నారు. వ్రాత పుస్తకాలను ఉపయోగించడం వల్ల చక్కటి వ్రాత, విద్య పట్ల అవగాహన తో పాటు మంచి జ్ఞాపక శక్తి పెంపొందుటకు దోహద పడుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు మాట్లాడుతూ మారుమూల ఉండే ఈ పాఠశాలలను గుర్తించి విద్యార్థులకు నోటు పుస్తకాలను ఇవ్వటం చాలా సంతోషించదగ్గ విషయంగా తెలుపుతూ సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ, పట్టభద్రుల సంఘం తరపున ఈ ప్రాంత పాఠశాలల విద్యార్థులకు సుమారు ఎనిమిది వేల పుస్తకాలు పంపిణీ చేయడం



జరిగిందని, మౌలిక వసతులు కల్పనలో ఈ సంఘం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, శరత్ బాబు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు, ఉపాధ్యాయులు మురళీ కృష్ణ, యమున, రాజ్యలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# 29న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### - జడ్జి కె.భరత్ చంద్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 29న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి కోర్టు ఆవరణలో జడ్జి కె.భరత్ చంద్ర కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బందితో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే లోక్ అదాలత్ లను నిర్వహించి కేసులను పరిష్కరిస్తున్నదని తెలిపారు. వాది, ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టు కేసుల పెండింగ్ సమస్యకు లోక్ అదాలత్ పరిష్కారమని అన్నారు. కోర్టుల్లో పెండింగులో వున్నకేసుల్లో ఎక్కువగా క్రిమినల్ కేసులేనని, వాటిలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించకోవాలని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వెల్ఫేర్, పంచాయతీ సెక్రెటరీలతో సమావేశం: ఎంపీడీవో

పొదిలి, మేజర్ న్యూస్: వృద్ధులు, వికలాంగుల పింఛన్లపై ముందస్తుగా సచివాలయ వెల్ఫేర్, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ గౌసియా బేగం సమావేశం నిర్వహించారు. రానున్న నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పింఛన్ ను వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఇవ్వాల్సి వస్తుందని ఎంపీడీవో సూచించారు.మండలంలో పింఛన్ తీసుకునే ప్రతిఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మండల పరిషత్ అధికారి గౌసియా బేగం తెలిపారు.కార్యక్రమంలో వెల్ఫర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 29న మెగా లోక్ అదాలత్

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి కోర్టు భవనాల సముదాయంలో ఈ నెల 29న మెగా లోక్ అదాలత్ జరుగుతుంది అని నాయమూర్తులు తెలిపారు. గ్రామాలలోని ప్రజలు చిన్న గొడవలు పడి కేసులు పెట్టుకొని సమయం, డబ్బు వృధా చేసుకోవద్దని సీనియర్ సివిల్ జడ్జి శివ శంకర్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ప్రియదర్శిని కోరారు. కక్షి దారులు అందరు ఈ అవకాశంను వినియోగించుకోవాలని న్యాయమూర్తులు కోరారు.


# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కందుల



పొదిలి ,మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి కందుల రాజశేఖర్ మర్యాదపూర్వంగా కలిశారు.

# వైభవంగా శ్రీ మల్లమాంబ సమేత మల్లికార్జున స్వామి వార్షికోత్సవం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామంలో శ్రీ మల్లమాంబ సమేత మల్లికార్జున స్వామి రెండో వార్షికోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. పూజారి దుబ్బాకుల నరేష్ శర్మ శ్రీ మల్లమాంబ సమేత మల్లికార్జున స్వామి వాళ్లకు ఉదయం అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ముండ్లమూరు గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో అభిషేకం పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారికి మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేంపాడు, పెద్ద రావిపాడు, పసుపుగల్లు,తురకపాలెం, చంద్రగిరి, శంకరాపురం, తమ్మలూరు తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి శ్రీ మల్లమాంబ సమేత మల్లికార్జున స్వామి వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు సేకరించారు. పూజలు చేసిన భక్తులను పూజారి దుర్గాకుల నరేష్ శర్మ ఆశీర్వదించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.





# 21న శ్రీ కనక నాగవరవమ్మ 39వ 'సిడి మహొత్సవం'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట గ్రామం రావూరిపేట శివారులో వేంచేసి ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి 39వ సిడి మహొత్సవం 21వ తేదీ సాయంత్రం 4:26 ని" జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సిడి మహొత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు, ఏలూరు సాంబశివరావు శాసనసభ్యులు పర్చూరు, ఎం ఎం మాల కొండయ్య శాసనసభ్యులు చీరాల రావడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ కనక నాగవరపు అమ్మవారిని దర్శించుకొనుటకు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చి సిడి మహొత్సవమును జయప్రదం చేయవలసిందిగా దేవస్థాన కమిటీ నిర్వాహకులు తెలిపారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం ధాతల సహకారంతో ఉచిత మంచినీరు, ప్రసాదము, అన్నదాన కార్యక్రమం జరుగునని తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డికి విలాసవంతమైన భవనాల పిచ్చి

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి విలాసవంతమైన భవనాల నిర్మించుకునే పిచ్చి ఉందని అందులో భాగంగానే హైదరాబాద్ బెంగళూరు పట్టణాల్లో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండో పర్యాయం ముఖ్యమంత్రి అవుతానని కలగంటూ విశాఖపట్నంలో ఋషికొండ బీచ్ వద్ద విలాసవంతమైన భవనాలను నిర్మించారని గతంలో అక్కడికి ఏ అధికారిని కూడా వెళ్ళనిచ్చేవారు కాదని ఆరోపించారు. పేద ప్రజలను మోసం చేయడం వల్లే జగన్ రెడ్డికి ప్రజలు 11 సీట్లు కట్ట పెట్టారని అమరావతి ప్రాంత ప్రజల ఉసురు తగిలింది అన్నారు.చంద్రబాబు నాయుడు విజన్, పవన్ కళ్యాణ్ ఆలోచన, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అండతో రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు.2014 -2019 మధ్యకాలంలో ఏ విధంగా అభివృద్ధి జరిగిందో అంతకంటే మిన్నగా 2024 నుంచి ఏర్పడిన కొత్త ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని త్వరగా అభివృద్ధి చేస్తాం అన్నారు. ఇప్పుడున్న కలయికతో పోలవరం , అమరావతి త్వరగా అభివృద్ధి జరుగుతుం దని రాష్ట్ర ప్రజలకు అమరావతి




రాజధాని అని గర్వంగా చెప్పుకునే రోజు ఇది అని అన్నారు. చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు ను సందర్శించి పూర్తి సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అండతో తీర ప్రాంతమైన రేపల్లెను కూడా అభివృద్ధి చేస్తా అని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాకతో రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు.భీమిలి ప్రాంతంలో ఉన్న పర్యాటక కేంద్రాలను కొల్లగొట్టి ఋషికొండను అభివృద్ధి చేశామని చెప్పారు ఋషికొండపై ఆ పార్టీ నాయకులకే సరైన అభిప్రాయం లేదని ఎద్దేవా చేశారు.ఋషికొండను ధ్వంసం చేసి ప్రజాధనాన్ని వృధా చేశారని ఆరోపించారు.ప్రభుత్వ భవనం కట్టాలంటే నియమ నిబంధనలు ఉంటాయని వాటిని జగన్ రెడ్డి కాలరాశారని విమర్శించారు. కృష్ణాజిల్లాలోని అగ్రిగోల్డ్ కు సంబంధించిన భూములను మాజీమంత్రి జోగి రమేష్ వారి కొడుకు బంధువులు భూ హక్కు పత్రాలు మార్చారని అభియోగం వచ్చిందని వాటిపై కూడా పూర్తిగా విచారణ చేపట్టి తప్పు చేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. వరుసగా మూడు సార్లు గెలిపించిన నా నియోజకవర్గ రేపల్లె ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. 2014 లో జరిగిన ఎన్నికల్లో కూడా నన్ను నమ్మి ఈ ప్రాంత ప్రజలు గెలిపించారని రేపల్లె ప్రాంత ప్రజలు నాకు హ్యాట్రిక్ విజయం అందించారని రేపల్లె ప్రాంతాన్ని నా శాయశక్తుల అభివృద్ధి చేస్తానని తెలిపారు. నన్ను నమ్మి నాతోపాటు మొదటి నుంచి ఉన్న తెలుగుదేశం పార్టీ అభిమానుల్ని గుర్తుంచుకుంటా వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానని తెలిపారు. ఇప్పుడున్న మా కలయిక కూటమి కలయిక తో రాష్ట్రంలో త్వరగా అభివృద్ధి జరుగుతుందని మా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు వెళ్ళదని గుర్తు చేశారు.అమరావతే ఏకైక రాజధాని ఇప్పటికే అమరావతిలో ఎలక్ట్రికల్ రోడ్లు అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన విజయవంతం చేద్దాం: సంయుక్త కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్ల జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు.గవర్నర్ పర్యటనపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొంటారని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిల్లాలోకి ప్రవేశించినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. పటిష్టమైన భద్రత కల్పించాలని ఆయన సూచించారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. అత్యవసరమైన వైద్య సేవలకు వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గవర్నర్ పర్యటనలో



కాన్వాయ్ వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగే కార్యక్రమాలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులను కలిసిన మాగుంట





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నెల్లూరులోని కోటంరెడ్డి కార్యాలయంలో కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, వారి సోదరుడు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి లను మంగళవారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాలు అందజేసి వారికి శుభాకాంక్షలను తెలియజేశారు. తర్వాత మాగుం టను శాలువాతో సత్కరించారు. అనం తరం ఇరువురు పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## నేడు మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒంగో లు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రజలకు అందుబా టులో ఉంటారని మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 ఒంగోలులో ప్రకాశం భవనంలోని స్పందన సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమం, సచివాలయాలు, గ్రామ వాలంటీర్ల శాఖా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి జిల్లా అధికారులతో నిర్వహించు సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## మంత్రి స్వామికి మిరియం శ్రీనివాసులు అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి డోల బాలవీరాంజనేయస్వామికి 139 బిసి కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు అభినందనలు తెలియజేశారు. మంగళవారం మంత్రి స్వగ్రామం నాయుడుపాలెంలో కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు. కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలు ఒంగోలు జిల్లాలో కలుపుతానని ప్రకటించిన చంద్రబాబు నాయుడు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త జిల్లాల ఏర్పాటు ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా గతంలో ఏర్పాటు చేశారని, నేటికీ ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా హెడ్ క్వార్టర్‌కి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాలయాపన చేయకుండా వెంటనే ఒంగోలు జిల్లాలో కందుకూరు అద్దంకి నియోజకవర్గాలను కలపాలని అలాగే మార్కా



పురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా తమకు ఇష్టమైన రీతిలో జిల్లాల ఏర్పాటు చేసి ప్రజల తీవ్ర ఇబ్బందులు కలగజేసిందని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు.

# ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం 56 వ వార్షిక స్నాతకోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం 56 వ వార్షిక స్నాతకోత్సవం ఆహ్వాన పత్రికను విడుదల చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ శారదా జయలక్ష్మి, బాపట్ల అగ్రికల్చర్ బీఎస్సీ కాలేజీ నందు ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం 56వ వార్షిక స్నాతకోత్సవం 19.06.2024న జరుగునని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఏ ఆర్ ఈ సెక్రటరీ, ఐ సి ఏ ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి మాట్లాడుతూ డా. పాఠక్ న్యాయకత్వం అద్భుతమైన రచనలు జాతీయ అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన అభివృద్ధి స్వరూపాన్ని మార్చేశాయి. కొత్త శిఖరాలను అందుకునేలా చేశాయి, అంతర్జాతీయ కమిటీలలో భాగ్యస్వామ్యం ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి ఆయన చేసిన




కృషిని నొక్కి చెబుతాయని ఎన్నో అవార్డులు ఆయన్ను సత్కరించాయని తెలిపారు.2022-23లో పట్టభద్రులైన విద్యార్థిని, విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు అందుకోబోతున్న గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ అవార్డు గ్రహీతలు పాల్గొంటారని కొంతమంది ఉత్తమ విద్యార్థులకు బంగారు పథకాలు అందించనున్నారు అని పరిశోధన అధ్యాపకులకు పది అవార్డులు అందించనున్నారని తెలిపారు. 1965 నుండి ఈ విశ్వవిద్యాలయంలో 35245 అండర్ గ్రాడ్యుయేట్లు, 11446 పోస్ట్ గ్రాడ్యుయేట్లు గా పీహెచ్డీ తో సహా 46691 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని అన్నారు. మా శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు, విస్తరణ సేవలు, విద్యార్థులు కనబరిచిన ప్రతిభలో ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ లో విశ్వవిద్యాలయం 20వ స్థానంలో నిలిచిందని చెప్పారు.వ్యవసాయ కళాశాల, బాపట్ల దక్షిణ భారత దేశంలో రెండవ పురాతన పేరు గాంచిన వ్యవసాయ కళాశాల. పూర్వ విద్యార్థులు విద్యా, వైజ్ఞానిక, పరిశ్రమ, ఆర్థిక, రాజకీయ రంగాలలో అత్యున్నత స్థానాలను పొందారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన వరి వంగడం బిపిటి 5204 - సాంబ మహసూరిని పరిశోధన ద్వారా వ్యవసాయ కళాశాల, బాపట్లలో రూపకల్పన చేసారు. రైతు సేవలో 78 వసంతాలు పూర్తిచేసుకుంది బాపట్ల వ్యవసాయ కళాశాల అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రామచంద్రరావు రిజిస్ట్రార్, డాక్టర్ ఏవి రమణ పిజి స్టడీస్, డాక్టర్ మనీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్, డాక్టర్ శ్రీ లక్ష్మీ డీన్ కమ్యూనిటీ సైన్స్, డాక్టర్ వి. శ్రీనివాసరావు అసోసియేట్ డీన్ బాపట్ల, డాక్టర్ పి అనిల్ కుమార్ టిఎస్ విసి, డాక్టర్ ఎం సి ఓబయ్య సీనియర్ ప్రొఫెసర్ యూనివర్సిటీ హెడ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్.

# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన వెంకటసత్యం, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిశారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసిన ఇండ్లవెంకటసత్యం ఉగ్రనర సింహారెడ్డికి ప్రత్యేక అభినందన శు భాకాంక్షలు తెలుపగా సి.ఎస్.పురం మండలంలో మెజారిటీ సాధనకు టిడిపి, జనసేన నాయకులతో కష్టపడి పనిచేసిన బిజెపి నాయ కులను అదేవిధంగా నియోజక



వర్గంలో బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని కలిసిన వారిలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, నాయకులు, నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



# పువ్వాడి వెంకటేశ్వర్లును సన్మానించిన టిడిపి నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో మండలంలో అఖండ మెజారిటీ సాధించిన సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లను టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని శేష మహల్ ప్రాంగణంలో మంగళవారం టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ను టిడిపి నేతలు కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పువ్వాడి రామకృష్ణ, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్ ఖాజా రంతుల్లా, షఫి రంతుల్లా, మోరుబోయిన గిడ్డయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే ఉగ్రకు వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి కుటుంబ సభ్యులు

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొం దిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహాండ్డిని టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం కనిగిరి టిడిపి కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ కుటుంబ సమేతంగా ఉగ్ర నరసింహారెడ్డిని కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి యువ నాయకులు పువ్వాడి రామకృష్ణ, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి వెంకటలక్ష్మి, పువ్వాడి బిందు, పువ్వాడి రజని పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి లోకేష్‌ని కలిసిన ప్రత్తిపాటి పుల్లారావు, గోపి

మార్టూరు, మేజర్‌న్యూస్: మంగళగిరి ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి లోకేష్ బాబుని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కావూరి గోపి మంగళవారం ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్దే ధ్యేయంగా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలసిన పాదయాత్ర అభిమానులు

కందుకూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఇంటూరి నాగేశ్వరావు భారీ మెజారిటీ తో పాటు రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి గా ఎన్నికైన సందర్భంగా కందుకూరు నియోజకవర్గ యువ నాయకుడు అబ్బురి వేణు ఆధ్వర్యంలో ఇంటూరి నాగేశ్వరావు అభిమానులు మొక్కు



తీర్చుకునేందుకు కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమల వరకు చేసిన పాదయాత్ర విజయవంతంగా ముగించుకొని ఎమ్మెల్యే నాగేశ్వరావును మంగళవారం ఉదయం కలిసి స్వామివారి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు అభిమానులతో ఎనిమిదో రోజులు పాటు 236 కిలోమీటర్లు మేర సాగిన పాదయాత్ర అనుభవాలును అడిగి తెలుసుకోవడంతో పాటు అందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కందుకూరు నియోజవర్గ యువ నాయకుడు అబ్బూరి వేణు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన వారిలో అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, వేంకట్, రమణయ్య, సంపత్, శ్రీను, ప్రకాష్,వెంగబాబు,బాబీ పలువురు పాల్గొనడం జరిగింది.

# చార్‌దామ్ యాత్రను పూర్తి చేసుకొని ఎమ్మెల్యే కందులను మర్యాదపూర్వకంగా కలిసిన గునుపూడి

## గునుపూడి ఆధ్వర్యంలో భారీ వాహనాల్లో తరలిన ఆర్యవైశ్యులు, అభిమానులు

## భారీ విజయోత్సవ కేక్‌ను కట్ చేసిన ఎమ్మెల్యే కందుల





పొదిలి,మేజర్‌న్యూస్: చార్‌దామ్ యాత్రను పూర్తి చేసుకొని వచ్చిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మార్కాపురం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన కందుల నారాయణరెడ్డిని మంగ్లవారం మార్కాపురంలోని ఆయన నివాసంలో ఆర్యవైశ్య నాయకులు,ఆయన అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా గునుపూడి భాస్కర్,ఆయన సోదరుడు గునుపూడి మధుసూదనరావులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పూలమాలలు వేసి,శాలువాలు కప్పి,బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గునుపూడి ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ కేకును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు.అనంతరం గునుపూడి మధుసూదనరావు,షేక్ జిలానీబాష,సోమిశెట్టి శ్రీదేవిలు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులు మాగుంట శ్రీనివాసరెడ్డి,కందుల నారాయణరెడ్డిల విజయంలో గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు,అభిమానులు ఎనలేని కృషి చేశారన్నారు.భవిష్యత్తులో గునుపూడి భాస్కర్‌కు అందుకు తగ్గ ప్రతి ఫలం ద క్కించాలని కోరారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే కందుల పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని హామీనిచ్చారు.గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్దులు మాగుంట,కందుల గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గునుపూడి మధుసూదనరావు,కరెంట్ ఎస్ఇ కారంశెట్టి సత్యన్నారాయణ,వైద్యాధికారి కొండా నాగరాజు,సోమిశెట్టి శ్రీదేవి,సామి రాజా,సోమిశెట్టి చిరంజీవి,అలవల శ్రీను,గునుపూడి కిష్టయ్య,అప్పల సత్యం,భూమా రాంబాబు,,భూమా శ్రీను,భూమా పవన్,మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలానీబాష,షేక్ సందానీ, మహమ్మద్,షేక్ మదార్‌వలి,సరైనోడు,ఒగ్గు వెంకట రామయ్య,పమిడిమర్రి క్రిష్ణ,దివ్వెల మురళి,రావూరి సుబ్బరాయుడు,రాజస్థాన్ కిషోర్,కారంశెట్టి కిషోర్,వరికుంట్ల వెంకటేశ్వర్లు,సామి సూరి,చెంచునారాయణ,రాజా,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.





# గునుపూడికి శుభాకాంక్షలు ..

పొదిలి,మేజర్‌న్యూస్: చార్‌దామ్ యాత్రను పూర్తి చేసుకొని వచ్చిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌ను మంగ్లవారం ఆయన నివాసంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు,ఆయన అభిమానులు కలిసి పూలమాలలు వేసి,శాలువాలు కప్పి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్భంగా గునుపూడి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్ధులు మాగుంట శ్రీనివాసరెడ్డి,కందుల నారాయణరెడ్డిలు ఘన విజయం సాధించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో గునుపూడి మధుసూదనరావు,సోమిశెట్టి శ్రీదేవి,సామి



రాజా,సోమిశెట్టి చిరంజీవి,అలవల శ్రీను,గునుపూడి కిష్టయ్య,అప్పల సత్యం,భూమా రాంబాబు,,భూమా శ్రీను,భూమా పవన్,మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలానీబాష,షేక్ సందానీ,మహమ్మద్,సరైనోడు,ఒగ్గు వెంకట రామయ్య,పమిడిమర్రి క్రిష్ణ,దివ్వెల మురళి,రావూరి సుబ్బరాయుడు,రాజస్థాన్ కిషోర్,కారంశెట్టి కిషోర్,వరికుంట్ల వెంకటేశ్వర్లు,సామి సూరి, చెంచునారాయణ,రాజా,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులను ఆదుకోవాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్ళూరు మండల ప్రాంత రైతులు, యువత ఉపాధి మార్గం క్రింద పాడి పరిశ్రమను ఎంచుకొని జీవనం సాగిస్తున్నారు. వీరు, వీరితో పాటు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలాది మందికి వివిధ రూపాలలో ఉపాధి కల్పిస్తున్నారు. ప్రస్తుత కాల పరిస్థితులలో మా దగ్గర ఉన్న ఆవు పాలు, గేదె పాలు ఈ చుట్టు ప్రక్కల ఉన్న ప్రైవేటు పాల శీతలీకరణ కేంద్రాలకు విక్రయించుకుంటున్నాము. కాని వారు సంవత్సర కాలములో కొన్ని నెలలు అధిక ధరకు, కొన్ని నెలలు అత్యల్ప ధరకు, కొన్ని సార్లు అకస్మాత్తుగా పాలు వద్దు అని నిరాకరించుట చేత మాకు గతములో కూడా అనేక మార్లు నష్టము వాటిల్లియున్నది. ఆ సమయములో పాలు ఎవ్వరికి పోయాలో తేలియక, అగమ్యగోచర పరిస్థితులలో పాడి పశువులను అర్థాంతరంగా తక్కువ ధరకు, నష్టానికి తేగనమ్మకున్న సందర్భాలు కలవు. ఇదే కాక ప్రకృతికి సంబంధించిన అటుపోట్లు అనగా మేతలేమి, కరువు సమస్యలు దాటుకొని ఎంతో మందికి జీవనోపాధి కలిగించే పాడి రైతుల పరిస్థితి దయనందనీయంగా మారింది. దీనికి పరిష్కార మార్గంగా ఏ లాభాపేక్షలేకుండా, పాడి రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేసేట్టువంటి ఒంగోలు పాల శీతలీకరణ కేంద్రమును పునరుద్ధరించి, తద్వారా పాడి రైతులను ఆదుకోగలరని మనవి.ఒంగోలు పాల శీతలీకరణ కేంద్రముకు అత్యధిక పాలు విక్రయించ గల సామర్థ్యం మరియు అత్యధికముగా పొడరు చేయగల్గిన ఆసియాలోనే అతిపెద్ద ప్లాంట్ ఉండుటచే రైతులకు మేలు చేయగలరని, లాభాపేక్షలేని ఇటువంటి పాలశీతలీకరణ కేంద్రములు రైతులను ఆదుకున్న గత అనుభవాలను మరలా ఒక్కసారి గుర్తుచేసుకుంటూ, ఒంగోలు పాలశీతలీకరణ కేంద్రమును త్వరగతిన పునరుద్ధరించాలని మనవి. దీనితో పాటు ప్రస్తుత పాడి రైతుల అవస్థలను తీర్చగల మెరుగైన మార్గం ఏమైన ఉన్నచో రైతులకు తెల్పగలరని, మీ అజమాయిషీలో పాలశీతలీకరణ కేంద్రములను సందర్శించి మాకు తగు న్యాయము చేసి మా పాడి రైతులను, మా పై ఆధారపడి ఉపాధి పొందుతున్న వారిని ఆదుకోవాలి అని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు తూము రవి కుమార్, నవులూరి నరేంద్ర, వేమా కోటేశ్వర రావు, కళ్యాణ్, మహిళా తదితరులు పాల్గొన్నారు.

# హెూం మంత్రి అనితను కలసిన నాయబ్ రసూల్



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను పామూరు పట్టణానికి చెందిన టిడిపి కేంద్ర కార్యాలయ ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్ షేక్ నాయబ్ రసూల్ కలిశారు. హెూం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో హెూంశాఖ మంత్రి అనితతో భేటీ అయి పలు విషయాలు చర్చించారు. పాయకరావుపేట ఎమ్మెల్యేగా 45 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందడంలో నయాబ్ రసూల్ చేసిన ప్రధాన పాత్ర మరువలేనిదని ఈ సందర్భంగా నాయబ్ రసూల్‌ను అభినందించింది. ఓ పోలీస్ అధికారి తనను ఆర్థికపరంగా చిత్రహింసలు గురి చేశారని ఇటువంటి ఘటన తనకే ఎదురైతే సామాన్య కార్యకర్తలకు ఏ విధంగా ఉందో మీరు ఒక్కసారి అర్థం చేసుకోవాలని ఆమెకు వివరించారు. ఏ పోలీస్ అధికారి అయితే నిన్ను ఇబ్బంది పెట్టారో ఆ అధికారిని వదిలేది లేదని మంత్రి వంగలపూడి అనిత తనకు తెలిపిందని నాయబ్ రసూల్ సూర్యతో ముచ్చటించారు.



# టిడిపి నేతల దాడులను ఖండిస్తున్నాం

## మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కుందురు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కార్యకర్తలను కాపాడు కోవడానికి ఎలాంటి పోరాటా నికైనా సిద్ధమే గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి మంగళవారం గిద్దలూరు పట్టణంలోని వారి నివాసం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ముందుగా గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తుముల అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు రాష్ట్ర వ్యాప్తంగా, గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ నేతలు చేస్తున్న దాడులను ఖండిస్తూ దాడులకు నిరసన వ్యక్తం చేస్తున్నా, ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా సహించేది లేదు. వైసీపీకి సహాకరించిన ప్రజలపై కూడా దాడులు చేస్తు టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సర్వసాధారణం దాడులు చేయడం మంచి పరిణామం కాదు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి

## మండల సమావేశంలో బిజెపి నాయకులు పి.వి.కృష్ణారావు

మార్కాపురం, మేజర్‌న్యూస్: బీసీలు అన్ని రంగాలలో రాణించాలి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మార్కాపురం మండల సమావేశం స్థానిక బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు హాజరై దేశంలో 52 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా పెరిగినప్పుడే సమ న్యాయం జరుగుతుందని అందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాలు అందిపుచ్చుకొని ఎదిగేందుకు పాటుపడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా శ్రీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఓర్చు వాసు లక్ష్మిరెడ్డి, ఏవి సుబ్బారావు, బిజెపి మండల కార్యదర్శి నాగార్జున, సురేష్ నాగరాజు, నాయుడు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# యస్‌యస్‌ఆర్ ట్రస్ట్ నిత్యావసరాల అందజేత



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: సమాజంలో మనతో పాటు జీవనం సాగిస్తూ అనుకోని పరిస్థితుల కారణంగా, ఆర్థికభారం కారణంగా కుటుంబ పోషణ కష్టసాధ్యంగా జీవిస్తున్న వారికి మన వంతుగా సహాయం అందించి ఆదుకోవాలని యస్‌యస్‌ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కంచి బాల సుబ్రమణ్యం అన్నారు. ప్రతి నెలా తమ సంస్థ ఆధ్వ ర్యంలో అనాధలకు, అభాగ్యులకు సహాయం అందిస్తున్న తరుణంలో, మంగళవారం ఓ చెంచు గిరిజన మహిళకు నిత్యవసరాలను పంపిణి చేయడం జరిగింది. అయిదు మంది సంతానం కలిగి వితంతువుగా మారిన గిరిజన మహిళకు తమ వంతుగా దాతృత్వం చాటుకోవడం సంతోషమన్నారు. యువకులు కూడా సామాజిక సేవ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, యువతరం తలచుకుంటే పేదరిక నిర్మూళన సాధ్యమన్నారు. జన్మదిన వేడుకలంటూ పాశ్చాత్య పోకడల మోజులో దుబారా ఖర్చులను తగ్గించుకుని, అభాగ్యులను ఆదుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మనం రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి చైర్మన్ సయ్యద్ షాబీర్ హుస్సేన్, ఆంధ్రప్రభ సీనియర్ పాత్రికేయులు చేకూరి చంద్రశేఖర్, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.



# బదిరుల పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ

## నిరంతరం సేవలు అందిస్తా: డా.మద్దాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక, సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థల 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు తనయుడు మద్దాళి పవన్ కుమార్ జ్ఞాపకార్థం స్థానిక బదిరుల పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.మద్దాళి మాధవరావు మాట్లాడుతూ తన కొడుకు మద్దాళి పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఎస్.కె.ఆర్.బదిరుల పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా నోటు పుస్తకాలు, విధ్యాసామాగ్రి పంపిణీ చేయటం జరిగిందన్నారు. నిరంతరం సేవలు అందించటం జరగుతుందన్నారు. త్వరలో పిల్లలందరికి ఉచితంగా ఆర్టీసి బస్ పాస్‌లు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తన సంస్థ శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక, సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ సంస్థల ద్వారా చీమకుర్తి మండలంలో షుమారుగా 3 వేలకు పైగా సేవా కార్యక్రమాలు, రెండు దశాబ్దాలకు పైగా నిర్వహిస్తున్నామన్నారు.. సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా పలు రాష్ట్రాల నుంచి 5 గౌరవ డాక్టరేట్లు పొందటం జరిగిందన్నారు. దాతల సహాయ సహకారాలతో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు డా.మద్దాళి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఆర్.బదిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి, మెప్మా ప్రతినిది ఆలూరి చిరంజీవి, టెలికాం ఉద్యోగి సీతాపతి, రోటరీక్లబ్ ప్రతినిది పరాంకుశం శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు జి.సుబ్బారెడ్డి,లక్ష్మణ బాబు, పద్మావతి, సుశీల, పావని, బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత

కందుకూరు,మేజర్‌న్యూస్: మానసిక ప్రశాంతత, బుద్ధి వికాసం, ఏకగ్రత, సకల జీవులతో మిత్రత్వం, కణాల పునరుత్పత్తి తరుగుదలతో వృద్ధాప్య ఛాయల నిరోధకత తదితర ఎన్నో లాభాలు "ధ్యానం" వల్ల లభిస్తాయని పిరమిడ్ ఆధ్యులు టీ.ఎస్.రామ మూర్తి ఉద్బోధించారు. సోమవారం బక్రీద్ సెలవు దినం కావడంతో ప్రకాశంఇంజనీరింగ్ కాలేజిలోని బాలుర వసతి గృహంలో విద్యార్థులతో షుమారు గంటసేపు ధ్యానం నిర్వర్తించారు. పాల్గొన్న విద్యార్థుల్లో 75 శాతం పరిపూర్ణత సాధించామని మాస్టర్ కి ఫీడ్ బ్యాక్ రావడం హర్షదాయకమని వార్డెన్ రజిని పేర్కొన్నారు. ప్రతినెల ఒక్కరోజైనా ధ్యానం



తరగతులు నిర్వహింప చేయాలని విద్యార్థులు కోరడం మరో శుభ పరిణామాన్ని వార్డెన్ సంతోషం వ్యక్తం చేశారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు,వీరబ్రహ్మేంద్రస్వామి, బ్రహ్మర్షి,పత్రీజీలు ధ్యానం ప్రాధాన్యతను వివరించారని మాస్టర్ టి.ఎస్.ఆర్ మూర్తి వెల్లడించారు. ధ్యానం ద్వారా పలు రోగాలు నయమవుతాయని ఆయన విద్యార్థులతో జరిపిన సంభాషణలో సోదాహరణంగా చెప్పారు. అన్ని సమస్యలకు పరిష్కారం ధ్యానమే మార్గమన్నారు. శాంతి సౌభాగ్యాలకు మార్గదర్శనం శ్వాస మీద ధ్యాస కార్యక్రమమని ఆయన అభివర్ణించారు.



# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన బిజేపి నేతలు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డిని నియోజకవర్గ బిజేపి నాయకులు మంగళవారం కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కనిగిరి టౌన్, ఆరు మండలాల సమస్యలు గురించి ఎమ్మెల్యేతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉగ్ర నరసింహారెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య,కో కన్వీనర్ శ్రీనివాస్, నరసింహులు, త్రిమూర్తులు, ఓలేటి రాధా కృష్ణమూర్తి, ఇండ్ల సత్యం ,పువ్వాడ దామోదర్, ముక్కు వెంకట్ రెడ్డి, సుబ్బారావు,సోమిశెట్టి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం,జాజం సుబ్బయ్య, వెంకటరమణ, నాగరాజు, బలరాం రెడ్డి, మస్తానయ్య, ఆదినారాయణ, మునగ మాలకొండయ్య తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ బడి పిలుస్తోంది



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని అంగన్వాడీ బడులలో అంగన్వాడీ బడి పిలుస్తోంది అనే కార్యక్రమం మార్కాపురం సిడిపిఓ ఆదేశాల మేరకు తర్లుపాడు సూపర్ వైజర్ కృష్ణవేణి పర్యవేక్షణలో తర్లుపాడు శివాలయం వీధి అంగన్వాడీ బడిలో నాయుడుపల్లి కాలనీలో గల అంగన్వాడీ బడిలో అంగన్వాడీ బడి పిలుస్తోంది అనే కార్యక్రమం అంగన్వాడీ టీచర్ గాలి శివమ్మ, శ్రీధర పద్మావతి నిర్వహించి తల్లులకు, గర్భవతులకు, ఒకటి నుండి 4 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ బడి వల్ల ప్రయోజనాలు, పోషకాహర వల్ల వచ్చే ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా పేరమ్మ, సావిత్రి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికుడిని పరామర్శించిన బుజ్జి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామానికి చెందిన పంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికుడు గొల్లపల్లి యోహానును పంచాయతీ



ప్రథమపౌరుడు షేక్ బుజ్జి(సర్పంచ్) పరామర్శించారు. ఇటీవల ఇంటిమీద మరమ్మతులు పనులు చేస్తుండగా కాలు జారి కిందపడి కాలికి దెబ్బతగిలి ఆపరేషన్ చేయించున్న విషయం తెలిసిన బుజ్జి మంగళవారం భాదితుడు యోహానును పరామర్శించి బాగా విశ్రాంతి తీసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుజ్జి, మిట్టపాలెం ఎస్సీపాలెంకు చెందిన పలువురు స్థానికులు ఉన్నారు.

# ప్రజా సేవల్లో బి.ఎన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎల్లప్పుడూ ప్రజలల్లో ఉంటూ...వారి కష్టసుఖాలల్లో పాలు పంచుకుంటూ, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలల్లో 30 వేలకు పైగా అఖండ మెజారిటీతో గెలుపపు సాధించిన పోరాటయోదుడు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్. 15 ఏళ్ల క్రితం రాజకీయ ప్రవేశం పార్టీ చేసి నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాలల్లో పాలుపంచుకుంటూ అందరి మన్ననలు పొందుతున్న బి.ఎన్.విజయ్‌కుమార్ గతంలో సంతనూతలపాడు నియోజకవర్గం నుంచి గెలుపొందిన శాసనసభ్యులు కంటే అత్యదిక మెజారిటి పొందటం విశేషం... సంతనూతలపాడు ఎమ్మెల్యేగా బి.ఎన్.విజయకుమర్ ప్రమాణస్వీకారం అనంతరం నియోజకవర్గంలో పర్యటించి నియోజకవర్గ సమస్యలపై దృష్టి పెడతారని నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ప్రేమజంటకు పెళ్ళి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాస రావు ఓ ప్రేమ జంట పెళ్ళి చేసుకోగా ఆశీస్సులు అందజేశారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తప్పిపోయిన కేసు విచారణలో ప్రేమ జంట పెళ్ళి చేసుకున్న విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. తెలిసిన వివరాల మేరకు శ్రీకాకుళం జిల్లాకు చెందిన తాకూరీ లిఖిత మరియు చీరాల పట్టణం వైకుంతపురంకు చెందిన జీరు సాయికుమార్‌లు గత ఏడు సంవత్సరాలుగా ప్రేమించుకుం టున్నారు.



ఈ క్రమంలో మే 25వ తేదిన లిఖిత తల్లిదండ్రులకు చెప్పకుండా శ్రీకాకుళం నుంచి చీరాలలోని సాయి కుమార్ ఇంటికి వచ్చేసింది. లిఖిత కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు శ్రీకాకుళంలో కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా చీరాల ఒకటో పట్టణ సీఐ శేషగిరిరావు ధృష్టికి లిఖిత చీరాలలోని సాయికుమార్ వద్ద ఉన్నట్లు సమాచారం తెలిసింది. సీఐ శేషగిరిరావు సాయికుమార్‌ను లిఖితను స్టేషన్‌కు పిలిపించి విచారించగా ఈ నెల 13వ తేదిన ఓ గుడిలో పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నట్లు తెలిపారు. ప్రేమ వివాహంతో ఒక్కటైన జంటకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు ఆశీస్సులు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# అందరికి అందుబాటులో ఉంటా

## యర్రగొండపాలెం అభివృద్ధి కోసమే పని చేస్తా

## ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెంలో ఉంటా అభివృద్ధి కోసం పని చేస్తానని తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్‌లో కూటమి శ్రేణులతో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని, ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూరిస్తానని తెలిపారు. ఎవరెవరో కొత్తవాళ్లు ఇప్పుడు కనిపిస్తున్నారని, వాళ్లందరికీ హెచ్చరిస్తున్నా మా పాత కార్యకర్తలు నలిగిపోయి ఉన్నారని, వాళ్లకు ఎవరైనా అడ్డు వస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ప్రతి కార్యకర్త తలేత్తుకు బతికేలా చేస్తానని తెలిపారు. యర్రగొండపాలెంలోనే ఉంటానని హామీ ఇచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి కోవర్థులు మన కార్యకర్తలకు రెచ్చగొట్టే విధానం అవలంబిస్తారని దానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి పార్టీ కోసం కష్టపడ్డ వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాల దిశగా అడుగులు వేద్దాం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే మాబు తెలుగుదేశం పార్టీ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, అంబటి వీరారెడ్డి, జనసేన మండల కన్వీనర్ కేతి మురళి తెలుగుదేశం పార్టీ





సీనియర్ నాయకులు రావిక్రింది సుబ్బరత్నం దొడ్డ శేషాద్రి ఈదర మల్లయ్య, చంటి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎన్. సత్యనారాయణ, తంగిరాల చెన్నారెడ్డి ఎస్సీ సెల్ నాయకులు జెడి లక్ష్మయ్య, కటికల దానం, ప్రధాన కార్యదర్శి షేక్ ఇస్మాయిల్, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, బాలకృష్ణ, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రసన్నాంజనేయ స్వామికి ఎమ్మెల్యే బిఎన్ ప్రత్యేక పూజలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు మంగమూరు రోడ్డు మర్రిచెట్టు కాలనీ సమీపంలో గల పొలిమేర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు టిడిపి నాయకులు పరిటాల కోటేశ్వరరావు ఇటీవల జరిగిన సంతనూతలపాడు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ గెలవాలని మొక్కుకున్నారు. ఇందులో భాగంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో 101 కొబ్బరికాయలను కోటేశ్వరరావు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తదితరులు కొట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడక స్వాములు, సంతనూతలపాడు మండల టిడిపి కన్వీనర్ మద్దినేని హరిబాబు, కార్పొరేటర్ మలగా రమేష్, టిడిపి నాయకులు ఎడవల్లి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు తదితరులు ఈ పూజలో పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

చీరాల, మేజర్ న్యూస్: ప్రభుత్వాన్ని ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకోవాలంటే సిబ్బంది చిత్త శుద్ధితో పనిచేయాలని శాసన సభ్యుడు ఎంఎం కొండయ్య సూచించారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన ఉన్న తెలుగుదేశం కార్యాలయంలో మంగళవారం సచివాలయ మరియు రెవిన్యూ సిబ్బంది ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకు ముంచి అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ప్రజలను



ఇబ్బంది పెట్టకుండా సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసయ్య, డీటీ అర్జున్, చీరాల మరియు వేటపాలెం మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం-2లో కిసాన్ సమ్మాన్ నిధి లైవ్ ప్రోగ్రాం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డిపాలెం-2 రైతుభరోసా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీచే 17వ ఇన్స్టల్మెంట్ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన విడుదల కార్యక్రమం లైవ్ ప్రోగ్రామ్ ఏర్పటు చెయ్యడం జరిగింది. ఈ పథకం ద్వార అర్హులైన ప్రతి రైతుకీ ప్రతి సంవత్సరం 6000 చొప్పునా అందజేయడం జరుగుతుంది. ఈ పథకం క్రింద వేటపాలెం మండలంలో 3,614 మంది రైతులకు లబ్ది చేకూరుతుందని, వారికి 2000 చొప్పున 72.28 లక్షల రూపాయలను విడుదల చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడిన మండల వ్యవసాయ అధికారి ఐ. కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్, జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

# నాటక రంగ ముద్దుబిడ్డ నాగినేని

ఒంగోలు, మేజర్‌న్యూస్: నాటక రంగంలో సంగీతం సాహిత్యం నాట్యం నటన రచన దర్శకత్వం వంటి అన్ని విభాగాలలో తిరుగులేని విధంగా అత్యంత ప్రభావశీలమైన స్ఫూర్తిదాయకమైన బాధ్యత నిర్వహించిన ప్రత్యేక హార్మోనిస్టు నాగినేని నరసింహారావు నాటక రంగ ముద్దుబిడ్డగా జిల్లా నాటక రంగ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని పలువురు నాటక ప్రముఖులు కవులు సాహితీవేత్తలు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం



6 గంటలకు శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో స్వర్గీయ నాగినేని నరసింహారావు 16వ వర్ధంతి సభ జరిగినది. సంస్థ అధ్యక్షులు మిడసల మల్లికార్జున రావు సంచాలకత్వంలో జరిగిన ఈ సభ కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆగమ వేద పండితులు పరాంకుశం కేశవాచార్యులు మాట్లాడుతూ తన ప్రతిభ పాటవాలతో నాటక రంగ బలోపేతానికి నాగినేని నరసింహారావు తన శాయశక్తులా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య సంస్థల ప్రతినిధులు మిట్నసల శాంతారావు, డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, గుంటూరు సత్యనారాయణ, ఐనంపూడి నరసింహారావు, వేముల సాంబమూర్తి, కొప్పోలు వెంకటేశ్వర్లు, నున్నా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని యుగాల దేవుడు శ్రీవేంకటేశ్వరుడు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవంగా ప్రసిద్ధుడైన శ్రీ వేంకటేశ్వరుడు అన్ని యుగాల దేవుడని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత, ఒంగోలు నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణ అన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత



శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం ఏర్పాటైన కార్యక్రమంలో డాక్టర్ రమేష్ కృష్ణ శ్రీ వేంకటేశ్వర వైభవం అనే అంశంపై ప్రశంగించారు. అష్టాదశ పురాణాలతో పాటు పలు గ్రంధాలలోని భగవంతుని ఉనికి గురించి సాధికారక విశేషాలను రమేష్ కృష్ణ చక్కగా తెలియ చెప్పారు. వెంకటాద్రితో సమానమైన కొండగాని శ్రీ వేంకటేశ్వర స్వామి వారితో సమానమైన దైవం గానీ లేరని రమేష్ కృష్ణ స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధ వారం ఉదయం 9.30లకు శ్రీవారి కల్యాణం, సాయంత్రం తిరువీధి ఉత్సవం, స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.





# మీ కోసం నేనున్నా...

## - మీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం
## - ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లకు వినతులు వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీ కోసం నేనున్నా, మీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఉద్యోగులతో పాటు ప్రజలకు హామీ ఇచ్చారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఉన్న దామచర్లను ఉద్యోగులతో పాటు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం నగరంలో వివిధ వర్గాల ప్రజలు వినతి రూపాల్లో దామచర్లకు సమస్యలను వివరించారు. ప్రజలు చెబుతున్న సమస్యలను వింటూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఆశా వర్కర్స్, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి శాలువాతో దామచర్లను సత్కరించారు.

## మంత్రి కొల్లు రవీంద్రకి బొద్దులూరి అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఎక్సైజ్ అండ్ మైన్స్ అండ్ జియాలజీ మంత్రి కొల్లు రవీంద్రని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు కలిశారు. మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి మంత్రికి అభినందనలు తెలియజేశారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు. బొద్దులూరితో పాటు మండల అధ్యక్షుడు దుంప కోటిరెడ్డి కృష్ణ, తదితరులు ఉన్నారు.

## మంత్రి స్వామికి రాయపాటి జగదీష్ అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ అభినందనలు తెలియజేశారు. ఆయన స్వగ్రామంలో



మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రకాశం జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్ మొత్తాన్ని నూతన భవనాలను ఏర్పాటు చేసి విద్యార్థులందరికీ కూడా మంచి వసతి కల్పించాలని కోరారు. ప్రకాశం జిల్లా యూనివర్సిటీ త్రిబుల్ ఐటీ నిధులు ఏర్పాటు చేసి ప్రకాశం జిల్లా కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని కోరారు. జగధీష్‌తో పాటు టిడిపి సీనియర్ నేత మండవ మురళీకృష్ణ, మండువ సుబ్బారావు, దుగ్గినేని వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

చీరాల, మేజర్ న్యూస్: ప్రభుత్వాన్ని ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకోవాలంటే సిబ్బంది చిత్త శుద్ధితో పనిచేయాలని శాసన సభ్యుడు ఎంఎం కొండయ్య సూచించారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన ఉన్న తెలుగుదేశం కార్యాలయంలో మంగళవారం సచివాలయ మరియు రెవిన్యూ సిబ్బంది ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకు ముంచి అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసయ్య, డీటీ అర్జున్, చీరాల మరియు వేటపాలెం మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో నేను బడికి పోతా స్టూడెంట్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, నేను బడికి పోతా లక్ష్యాన్ని వంద శాతం పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అధికారులతో సమావేశమై ఈ నెల 13వ తేదీ నుండి జూలై 12వ తేదీ వరకు నెల రోజుల పాటు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న నేను బడికి పోతా స్టూడెంట్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం - 2024-25 అమలుపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నెల 13వ తేదీ నుండి జూలై 12వ తేదీ వరకు నెల రోజుల పాటు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న నేను బడికి పోతా స్టూడెంట్ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో విద్యశాఖ, ఐ.సి.డి.ఎస్, సాంఘిక సంక్షేమం, మైనారిటీస్, డి.ఆర్.డి.ఎ, మెప్మా, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్స్‌ను భాగస్వాములను చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా ప్రణాలికలు రూపొందించాలన్నారు. ఈ ఎన్రోల్మెంట్ కార్యక్రమం అమలుపై రొజూ వారీ లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రతి రోజు గ్రామ స్థాయి నుండి, మండల, జిల్లా స్థాయి వరకు సంబంధిత శాఖల ను భాగస్వాములను చేసి ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో డోర్ టు డోర్ కాంపెయిన్ నిర్వహిస్తూ బడి బయట వున్న పిల్లలను గుర్తించడం, వారిని పాటశాలలో చేర్పించే కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టి నేను బడికి పోతా లక్ష్యాలను వంద శాతం సాధించాలన్నారు. ముఖ్యంగా 10వ తరగతి పాసు అయిన అమ్మాయిలు వంద శాతం కళాశాలలో జాయిన్ అయ్యారా లేదా పరిశీలించాలని, ఎవరైతే కళాశాలలో జాయిన్ కాలేదో వారిని గుర్తించి ఎ కారణం వలన జాయిన్ కాలేదో విశ్లేషణ చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీమతి సుభద్ర, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ మాధురి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి అంజనీ దేవి, మెప్మా పిడి రవి కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నడికుడి రైల్వే నిర్మాణం పనులు వేగవంతానికి కృషి

## - ఎమ్మెల్యే ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్: నడికుడి శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణం పనులు వేగవంతంగా జరిగేలా కృషి చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మండలం కలగట్ల వద్ద జరుగుతున్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణం పనులు మంగళవారం పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపి నిర్లక్ష్యం కారణంగా రైల్వే నిర్మాణం పనులు పూర్తి కాలేదన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చొరవతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. రైల్వే నిర్మాణం పనులు ప్రాధమిక దశలో ఉన్నందున ఇక్కడ అవసరాల దృష్ట్యా ఏమైనా మార్పులు చేర్పులు చేయాలంటే ఎన్డీఏ కూటమి కేంద్రంలో అధికారంలో ఉన్నందున సీఎం ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, షేక్ జంషీర్, గుడిపాటి ఖాదర్, బాలు ఓబులరెడ్డి, బ్రహ్మంగౌడ్, షేక్ షరీఫ్ ,సైకం మాలకొండారెడ్డి, బారా ఇమామ్ తదితరులు ఉన్నారు.